క్లుప్తంగా

ఆర్అండ్బీ ఏఈకి వినతి



వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

వేములవాడ/వేములవాడరూరల్: రోడ్డు ప్రమాదాలబారిన పడకుండా హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు పోతు అనిల్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఆర్అండ్బీ ఏఈ సతీశ్కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కోనాయపల్లి, పోచెట్టిపల్లి, నాగయ్యపల్లి, మర్రిపెల్లివద్ద రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. ఇందుకు స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. త్వరలోనే సైన్‌బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు సూచిస్తానని ఏఈ తెలిపారు. ఇక్కడ దిలీప్, ఎండీ పర్వేజ్, రాకేశ్, సందీప్, వెంకటసాయి, శేఖర్, రాజన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వినోద్కుమార్

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక ఆర్ అండ్ఆర్ కాలనీకి చెందిన చిక్కాల శ్రీనివాసరావు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్లో చేరారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 2కే రన్

సిరిసిల్లటౌన్: ఓటర్లను చైతన్యవంతం చేసేలా సిరిసిల్లలో ఆదివారం ఉదయం మున్సిపల్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డి.లావణ్య తెలిపారు. ఉదయం 6గంటలకు స్థానిక అంబేడ్కర్‌చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ కొనసాగుతుందని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు.

నియామకం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా నంది నరేశ్ నియామకమయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శని వారం మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి అందించారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ బండి సంజయ్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు కిరణ్‌నాయక్, వంగ శ్రీకాంత్ రెడ్డి, గాజుల దాసు, రాజుయాదవ్ ఉన్నారు.

సన్మానం



వేములవాడరూరల్: మలేషియాలో మే 12న జరిగే సిస్టోబాల్ ఇంటర్నేషనల్ కప్‌కు ఎడపెల్లి అనిల్ ఎంపికయ్యారు. మండలంలోని చెక్కపల్లికి చెందిన అనిల్ గతేడాది అక్టోబర్‌లో శ్రీలంకలో జరిగిన సెస్టోబాల్ చాంపియన్‌షిప్ పోటీలో ఎంపికైన విషయం తెలిసిందే. మళ్లీ మలేషియాలో జరిగే పోటీలకు ఎంపికవడంతో హైదరాబాద్‌లో సూర్య గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ తరఫున సన్మానించారు. అనిల్ సోదరుడు హరీశ్ పలు సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో అతన్ని సన్మానించినట్లు పేర్కొన్నారు.

డీఈవోకు వినతి



డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న ప్రవీణ్‌కుమార్

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రవేట్ పాఠశాలలు ఇటీవల పది జీపీఏ తక్కువ వచ్చినా ఎక్కువగా వచ్చినట్లు కరపత్రాలతో ప్రచారం చేస్తూ పిల్లలు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని బీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. దీనిపై జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కొన్ని పాఠశాలలు గతంలో వచ్చిన జీపీఏను ఈ సంవత్సరంలో వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు నరేశ్, అజయ్ తదితరులున్నారు.

బీఎస్పీకి రాజీనామా

తంగళ్లపల్లి: బీఎస్పీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్‌కుమార్ తన అనుచరులతోపాటు బహుజన సమాజ్ పార్టీకి శనివారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీనామా చేసిన వారిలో శ్యాగ యాదగిరి, పొన్నాల నర్సింలు, ములిగె రాజ్‌కుమార్, మహేశ్, సగుపాటి కిషన్, సురేశ్, అజయ్, ములిగె ప్రేమ్‌కుమార్, రాజశేఖర్, వెంకటేశ్, రవీందర్ తదితరులున్నారు.

తియ్యని ఉపాధి

- సిరిసిల్లలో విరివిగా చెరుకు రసం అమ్మకాలు
- పట్టణంలో పెరుగుతున్న ట్రెండ్
- చిరు వ్యాపారులకు ఉపాధి



సిరిసిల్లటౌన్: చెరుకు రసం చిరువ్యాపారులకు 'మధుర' ఉపాధి కలిగిస్తుంది. మండుటెండల్లో తీయని రుచిని కలిగించే చెరుకు రసం నిత్య వ్యాపారంగా మారింది. శీతల పానీయాలతో అనారోగ్యం కొని తెచ్చుకోవడం ఎందుకని ప్రజలు సహజ సిద్ధమైన చెరుకు రసం తాగుతున్నారు. వేసవితాపం తీర్చుకునేందుకు ప్రజలకు విభిన్న రుచుల్లో లభిస్తున్న చెరుకు రసంపై సండే స్పెషల్ కథనం..

సేంద్రియ చెరుకు రసం..

సేంద్రీయ చెరుకు జ్యూస్‌లో ఎలాంటి ఐస్ కలపకుండానే వ్యాపారులు విక్రయిస్తున్నారు. అందులోనూ ఎలాంటి దుమ్ము, ధూళి లేకుండా చూస్తున్నారు. కొత్తగా వచ్చిన మిషనరీ క్షణాల్లోనే చెరుకు గడలను పూర్తిగా పిండేసి..చల్లని రసం అందిస్తున్నాయి. చెరుకు రసం కోసం ప్రత్యేకంగా పండిస్తున్న మెదక్, నిజామాబాద్ వంటి సమీప జిల్లాల నుంచి సరుకును వ్యాపారులు దిగుమతి చేస్తున్నారు. వాస్తవానికి మామూలు చెరుకు రసానికి, ఈ సేంద్రీయ చెరుకు రసానికి చాలా తేడాలున్నాయని ప్రజలు తెలుపుతున్నారు.

పెరిగిన గిరాకీ

మండుతున్న ఎండల్లో ప్రజలు సేంద్రియ జ్యూస్ (చెరుకు రసం) తాగేందుకు ఇష్టపడుతున్నారు. పట్టణంలోని పాతబస్టాండ్, నేతన్నచౌక్, అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, కొత్తబస్టాండ్, వెంకంపేట తదితర ప్రాంతాల్లో సేంద్రియ చెరుకురసం విక్రయ స్టాల్స్ ఉన్నాయి. ఇక్కడికి పట్టణంలోని ప్రజలతో పాటు, పలుగ్రామాల నుంచి పట్టణానికి వచ్చిన ప్రజలు ఈ చెరుకు రసం తాగుతూ తాపం తీర్చుకుంటున్నారు. ఇతర శీతలరసాల్లో ఐస్ కలపడం ద్వారా ప్రజలకు దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులు వస్తాయన్న భయంతో సేంద్రియ చెరుకు రసానికి గిరాకీ బాగా పెరిగింది,. జిల్లాకేంద్రంలో రోజూ యాభై క్వింటాళ్లకు పైగా సేంద్రియ చెరుకును రసాలుగా విక్రయాలు సాగుతున్నట్లు అంచనా .

ఎక్కువ క్యాలరీలు



చెరుకు రసం తాగితే శరీరానికి శక్తి వస్తుంది. చెరుకులో అధిక క్యాలరీలు ఉంటాయి. ఎండలో తిరిగితే ఎక్కువ శక్తిని కోల్పోయే అవకాశం ఎక్కువ. తిరిగి మళ్లీ శక్తిని పొందేందుకు చెరుకుసరం మేలు.

ఎలగందుల జ్యోతి, అడ్వకేట్, సిరిసిల్ల

ఇరవై ఏళ్లుగా..



చాలామంది ఎండవేడిమి తట్టుకునేందుకు చెరుకు రసం తాగుతున్నారు. ఎలాంటి రసాయనాలు లేకుండా చెరుకు రసం అందిస్తున్నాం. ఇరవై ఏళ్లుగా ఉపాధి పొందుతున్నాను. మెదక్, ఇతర ప్రాంతాల నుంచి చెరుకును దిగుమతి చేసుకొని రసం తయారు చేస్తున్నాం.

గూడెపు అంజనేయులు

ఆరోగ్యానికి మేలు



వేసవిలో చెరుకు రసం ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఏ పానీయం తాగినా దాహం తీరడం లేదు. చెరుకురసం ఆరోగ్యానికి మేలని వైద్యులు కూడా సూచిస్తున్నారు. శుభ్రంగా ఉండే చెరుకుబండ్ల వద్ద రోజూ జ్యూస్ తాగుతున్నా.

నంది రాంప్రసాద్, సిరిసిల్ల

కాలనీల్లో తిరుగుతూ వ్యాపారం



రోజురోజుకూ చెరుకు రసానికి గిరాకీ పెరగడంతో డీజిల్‌తో నడిచే యంత్రాలు, వాహనాలపై అన్ని కాలనీల్లో తిరుగుతూ..యువకులు మొబైల్ వ్యాపారం నడిపిస్తున్నారు. వీటి ద్వారా ఇంట్లో ఉండే గృహిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు రోగులకు నేరుగా చెరుకురసం అందిస్తున్నారు. ఎండవేడిమికి చెరుకు రసం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్యులు సైతం తెలపడంతో వీటి వినియోగం ఎక్కువైంది. మొబైల్ చెరుకుబండ్లతో పాటు పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో యాభైకి పైగా బండ్లతో సుమారు వంద మంది యువకులు ఉపాధి పొందుతున్నారు.

ఐదు ఫ్లేవర్స్‌లో..

చెరుకు రసాన్ని విక్రయదారులు ఐదు ఫ్లేవర్స్‌లో అందిస్తున్నారు. అల్లం, నిమ్మకాయ, పూదీనా, జీరా, బ్లాక్‌పెప్పర్ రుచుల్లో విక్రయిస్తునారు. దీనిలో శక్తి–242 కాలరీస్, ప్రోటీన్–16గ్రామ్, పీచు పదార్థాలు–056 గ్రాం సహజ చక్కెర– 12.85గ్రామ్ పొటాషియం–150 ఎంజీ, సోడియం–1.16 ఎంజీ మెగ్నిషియం , –13.03ఎంజీ, ఫాస్పరస్–22.08ఎంజీ, ఐరన్–1.12ఎంజీ, కాల్షియం–18ఎంజీ, థియామిన్ –0.03ఎంజీ, రిబోఫ్లెవిన్–0.04ఎంజీగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

రాజేందర్ రావుకు మద్దతుగా ప్రచారం



ముస్తాబాద్: ఆవునూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆపార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్, ఆవునూర్, గూడెం, మద్దికుంట, మోహినికుంట, పోతుగల్ గ్రామాల్లో శనివారం వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆవునూర్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. చక్రధర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుండం నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, రాంరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్దారెడ్డి, భానుచందర్ రెడ్డి, ధర్మేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నిబాబు అన్నారు. రాగట్లపల్లి, తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట, రాచర్లగొల్లపల్లి, రాచర్ల బొప్పాపూర్, రాజన్నపేటలో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, లింగంగౌడ్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, కార్తీక్‌గౌడ్, పర్శరాములు, శ్రీనివాస్, సంతోష్ గౌడ్, గిరిధర్ రెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అజ్మీర భాస్కర్, నాంపల్లి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో..

రుద్రంగి: మండలకేంద్రంలో జెడ్పీటీసీ గట్ల మీనయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, నాయకులు గంగనర్సయ్య, గండి నారాయణ, గంగాధర్, వెంకటేశ్, మల్లేశం, మల్లయ్య, ఇప్ప మహేశ్, పెద్ద ఎత్తున నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దోస్త్‌ను వినియోగించుకోండి

వేములవాడఅర్బన్: ఉన్నత విద్యాశాఖ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్(దోస్త్) నోటిఫికేషన్‌ను విడుదలైందని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. దోస్త్ షెడ్యూల్ మూడు దశల్లో ఉంటుందని, మొదటి దశలో రిజిస్ట్రేషన్లు మే 6 నుంచి 25 వరకు, వెబ్ ఆప్షన్స్ మే 15 నుంచి 27 వరకు, సీట్ల కేటాయింపు జూన్ 3న జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ రిపోర్టింగ్ జూన్ 4 నుంచి 10 వరకు ఉంటుందని తెలిపారు. రెండోదశ జూన్ 4 నుంచి మొదలై జూన్ 24 వరకు, మూడో దశ జూన్ 19 నుంచి జూలై 3 వరకు ముగుస్తుందని తెలిపారు.

'బండి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

గంభీరావుపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, పత్తి స్వామిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి మోదీ ప్రధాని కావాలి

కోనరావుపేట: నరేంద్రమోదీ మరోసారి ప్రధాని కావాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ కోరారు. మండలంలోని కొండాపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ను గెలిపించాలని కోరారు. 8న జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని కోరారు. మండల నాయకులు బైరగోని సురేశ్‌గౌడ్, దండు శంకర్, మామిడి దామోదర్ రెడ్డి, యశోద రాజు, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

కొండపల్కలలో సంబరాలు



బాధ్యతలు స్వీకరించిన గడ్డం మేఘన

మానకొండూర్: కొండపల్కల గ్రామానికి చెందిన గడ్డం పురుషోత్తం, మాలతిలత దంపతుల ఏకైక కూతురు గడ్డం మేఘన జూనియర్ సివిల్ జడ్జిగా సిరిసిల్ల పట్టణంలో చార్జ్ తీసుకోవడంతో.. గ్రామంలో పద్మశాలీ కుల బాంధవులు టపాసులు పేల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. తొలి ప్రయత్నంలోనే రాష్ట్రంలో మూడో ర్యాంకును సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని పద్మశాలీ కులస్తులు అన్నారు. మాజీ ఎంపీపీ గడ్డం వెంకటేశం, గడ్డం మార్కెండయ, పోచమల్లు, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి, రాజలింగం, పచ్చునూరి మధునయ్య, గడ్డం అశోక్, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం సదానందం, గడ్డం కోటేశ్వర్, గడ్డం తిరుపతి, సంపత్, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



తరలివెళ్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తంగళ్లపల్లి: హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన చలో ఇందిరాపార్కు ధర్నాకు మండల కేంద్రంనుంచి నాయకులు తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లారం చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మాదిగలను మోసం చేశాయని ఆరోపించారు. ఎంపీ సీట్లను మాదిగలకు కేటాయించకుండా అవమానిస్తున్నందుకు నిరసనగా మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పసుల భీషుకుమార్, కమలాకర్, సుధాకర్, లచ్చయ్య, శ్రీకాంత్, మంగళి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు వినతిపత్రం అందిస్తున్న భవన నిర్మాణ కార్మికులు



తంగళ్లపల్లి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

సిరిసిల్లటౌన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు స్థానిక భవన నిర్మాణ కార్మికులు కోరారు. సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో ఆయనను లేబర్ అడ్డా వద్ద కలిసి మాట్లాడారు. కార్మిక భవన నిర్మాణంతో పాటు పెండింగ్ సమస్యలను వివరించారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ఎస్‌కు మ ద్దతు ఇస్తున్నట్లు సంఘం అధ్యక్షు డు లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు కోల శ్రీ నివాస్, పో కల దేవయ్య, పసుల బాలరాజు, సూర రుక్క వ్వ, దాసరి రాజేశం తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం గ్రామ శివారు దర్గావలి గుట్టపై సయ్యద్ దుర్వేషావలి దర్గా వద్ద ఈనెల 15న ఉర్సు ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అజీజ్‌బాయి సొంత ఖర్చులతో సుమారు రూ.50లక్షల వరకు వెచ్చించి వేడుకలు నిర్వహిస్తారు. శనివారం సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్‌కు అజీజ్‌బాయి ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు కలిసి ఆహ్వానపత్రిక అందించారు. మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షాదుల్లా, మజీద్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, ఉపాధ్యక్షుడు లాల్ మ హమ్మద్, కోశాధికారి హైమద్, ప్రధాన కార్యదర్శి వాజీద్, డాక్టర్ హైమద్ రఫిక్, జబ్బార్, తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు

తంగళ్లపల్లి: ఎమ్మెల్యే కేటీఆర్ సమక్షంలో బీఎస్పీ మండల నాయకులు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్‌కుమార్, జిల్లా ఈసీ మెంబర్ శ్యాగ యాదగిరి, మండల కార్యదర్శులు పొన్నాల నర్సింలు, చిట్యాల మహేశ్, గోపాల్‌రావుపల్లె గ్రామ అధ్యక్షుడు రాజ్‌కుమార్, అంకుశాపూర్ అధ్యక్షుడు సావనపెల్లి శేఖర్, ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, కార్యదర్శి ప్రేమ్‌కుమార్, కమలాకర్, శ్రీహరా, హరీశ్, తుడుం శ్రీనివాస్, రాకేశ్, సావనపల్లి రవీందర్, వెంకటేశ్, బోయిని స్వామి, రాజు, కొత్రి ముకేశ్, గండి దిలిప్, ప్రేమ్‌కుమార్, రాజు, గుగిల్ల సాయికుమార్, చందు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సెస్ చౌర్మన్ చిక్కాల రామారావు, నాయకలు మాట్ల మధు, ఎసిరెడ్డి రాంరెడ్డి, భాస్కర్ యాదవ్, సీనియర్ న్యాయవాది ఆవునూరి రామకాంత రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై దాస సుధాకర్ పేర్కొన్నారు. శనివారం తంగళ్లపల్లి, మండెపల్లి, తాడూర్‌లో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకున్న ఎస్సై

ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్సై దాస సుధాకర్ అన్నారు. శనివారం ఆయన పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు

కాంగ్రెస్ పాలనలో అన్నీ కష్టాలే



గంభీరావుపేట: ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న కొండూరు రవీందర్‌రావు



రుద్రంగిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట: కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు తప్పడం లేదని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని మల్లారెడ్డిపేట, ముచ్చర్లలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ప్రజలు గమనించాలని కోరారు. లక్ష్మణ్, దయాకర్‌రావు, అంజయ్య, కృష్ణమూర్తి, హరీష్, సురేందర్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి అన్నారు. మండలంలోని కోరుట్లపేట, రాచర్లగొల్లపల్లి, తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్, నారాయణపూర్, బండలింగంపల్లి, సింగారంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్ గౌడ్, నాయకులు పాశం దేవారెడ్డి, ప్రకాశ్‌గౌడ్, నారాయణ, ఆంజనేయులు గౌడ్, పర్శరాములు గౌడ్, సందీప్, లక్ష్మణ్, కిషన్, ఆయాగ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరు

ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ అందే సుభాష్ అన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీటీసీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను ఈ ప్రాంత వాసులు నమ్మరన్నారు. జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, నాయకులు రమేశ్, నర్సింహరెడ్డి, నర్సాగౌడ్, కిషన్, పులి రమేశ్, సుధాకర్ రావు, దేవయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంకిరెడ్డిపల్లెలో ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపారాణి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, గంగారెడ్డి, గణేశ్, రాజేశం, రవి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బిజీలో అధికారులు

ముస్తాబాద్: ఎన్నికల విధుల్లో అధికారులు బిజీగా ఉండగా కార్యాలయాలు బోసిపోతున్నాయి. ముస్తాబాద్ రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఇద్దరు వీఏవోలు మాత్రమే ఉన్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అంతా ఎన్నికల విధుల్లో వివిధ పనుల నిమిత్తం వెళ్లారు. పలు పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. అయితే తనతోపాటు డీటీ, ఆర్ఐలు, సీనియర్ , జూనియర్ అసిస్టెంట్లు అంతా ఎన్నికల విధుల్లో ఉన్నట్లు తహసీల్దార్ సురేశ్ తెలిపారు.